# ప్రతిపౌరుడు అవినీతిని అరికట్టడానికి కృషిచేయాలి

**- జిల్లా ఆదాయపన్నుశాఖ డిప్యూటీ కమిషనర్ రంగారావు**



బహుమతి అందజేస్తున్న కమిషనర్



అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

**కరీంనగర్, నవంబర్1, (కెఎన్ఎన్) :** ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడానికి కృషి చేయాలని, దీని ద్వారా అభివృద్ధికి బాటలు వేయడానికి అవకాశం ఉంటుందని జిల్లా ఆదాయపన్నులశాఖ డిప్యూటీ కమిషనర్ కె రంగారావు అన్నారు. కరీంనగర్‌లోని వావిలాలపల్లి, అల్ఫోర్స్ ఇ-టెక్నో జూనియర్ కళాశాలలో బుధవారం అల్ఫోర్స్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహ సదస్సు నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, కమిషనర్‌లతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రంగారావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో సాంకేతిక అభివృద్ధి ఎంతో అభివృద్ధి చెందిందని దాని ఫలాలు ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. బాధ్యతయూతంగా వ్యవహించి లంచ గొండితనాన్ని రూపుమాపడంమే కాకుండా అవినీతి పాల్పడే అధికారులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతి వ్యక్తి సమాజంలో ఉన్నతమైన విద్యను అభ్యసించి ప్రగతివైపు అడుగువేయడమే కాకుండా ఇతరులను సైతం చైతన్య పర్చి సమాజానికి ఆదర్శంగా నిలువాలన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశప్రజలకు భద్రతను కల్పించడమే కాకుండా దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అవినీతి నిరోధించడానికై భారత ప్రభుత్వం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలకు సమాజాకి స్పహాకల్పించడంలో కీలకంగా వ్యవహంరించడం అభినందనీయమన్నారు. ప్రతి వ్యక్తి ఒక అశయాన్ని ఎర్పచుకోవాలని అన్నారు. దేశం అన్ని రంగాలలో దుసుకెల్లాప్పుడే అభివృద్ధి నిరోధక శక్తులైన అవినీతి, కలుష్యం, పేదరికం ఇలాంటి పూర్తిగా నిర్మూలించబడతా యన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ వివిధ రాష్ట్రాల ప్రతినిధుల సహకారంతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తు దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా కాకుండా అవినీతి అంతమోందించడానికి ఒక ప్రక్రియ కొనసాగించాలన్నారు. వేడుకలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి, విశిష్టప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాయపన్నులశాఖ అధికారులు డి సుబ్బారెడ్డి, సౌరబ్ శ్రీవాత్సవ్, ఎస్పీ సింగ్, డికె మీనా, ఇన్‌స్పెక్టర్లు, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాలు




కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**కరీంనగర్ కల్చరల్, నవంబర్ 1, (కెఎన్ఎన్) :** కోతిరాంపూర్‌లోని గద్దె పెరుమాల్ల స్వామి ఆలయంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ కాళేశ్వరీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మునిపల్లి ఫణిత మాట్లాడుతూ క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలతో పాటుగా పవిత్ర మాసం అయిన ఈ కార్తీక మాసంలో వన భోజనాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేపట్టి మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మహిళలకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన మానసిక ఒత్తిడికి దూరమవుతారని తెలిపారు. మెతుకు మంజూల, కొండ రాధిక, బొండ్ల రజిని కుటుంబ సభ్యులను సన్మానించారు. పీడీజీ చిదుర సురేష్, జేసీ బద్రుద్దిని కిమని, మునేందర్, రాధిక, కొండ రాధిక, కోల లావణ్య, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**హుజూరాబాద్ టౌన్, నవంబర్ 1 (కెఎన్ఎన్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాలకొండ అనిల్‌రావు, నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప కుమారస్వామిలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తాపీ కార్మికసంఘం భవనంలో ఈ నెల 17న చేపట్టిన ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్‌రావు, కుమారస్వామిలు మాట్లాడుతూ...సమాన పనికి సమాన వేతనం, సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని, కాంట్రాక్టు లేబర్ విధానం రద్దు చేయాలని, బీడి పరిశ్రమపై జిఎస్టిని ఎత్తివేయాలని, కార్మికులందరికి కనీస వేతనం, ఈఎస్ఎల్, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. నీతి ఆయోగ్‌లో కార్మిక సంఘాలకు సభ్యత్వాలు కల్పించాలని, కనీస పెన్షన్ రూ. 3వేలు చెల్లించాలని తదితర కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్మికుల హక్కుల సాధనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఎంఎస్ దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 17న ఢిల్లీలో పార్లమెంట్ ఎదుట లక్షలాది మంది కార్మికులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ మండల అధ్యక్షులు పంచకోటి యోగానందచారి, ఆటో కార్మిక సంఘం మండల అధ్యక్షులు సంపత్, మోతె వీరస్వామి, గాజె శ్రీనివాస్, పాకాల రఘుపతిరెడ్డి, చాతరి కుమారస్వామి, బిక్షపతి, చంద్రమౌళి, బీట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# తూతూ మంత్రంగా గంబోజియా చేపల పంపిణీ

**- టీపీసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ గందె మాధవి**

**కరీంనగర్ కార్పొరేషన్, నవంబర్ 1 (కెఎన్ఎన) :**
నగర మంతా డెంగ్యూ, మలేరియా, చికున్‌గన్యా లాంటి విషజ్వరాలతో సతమవుతున్నా బల్దియా అధికార్లలో చలనం లేకుండా పోయిందని టీపీసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, 45వ డివిజన్ కార్పొరేటర్ గందె మాధవి అధికార్ల తీరుపై మండిపడ్డారు. బుధవారం నగరంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ....నగరంలో వంద మందికి డెంగ్యూ పాజిటివ్ జ్వరం సోకినట్లు మలేరియా అధికార్లు విల్లడించినా , బల్దియా అధికార్లు జ్వరాల నిర్మూలనకు తూ...తూ...మంత్రంగా రెండు డివిజన్‌లలో మాత్రమే గంబోజియా చెపలను ఖాళీ ప్రదేశంలో నిలిచిన నీటిపై వేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. పేరుకు స్మార్ట్‌సిటీ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెబుతున్నా నగరంలో కనీస మౌళిక వసతులు ఏర్పాటు చేయడంలో బల్దియా అధికార్లు విఫలం ఆయ్యారని స్పష్టం చేశారు. ప్రయివేటు ఆసుపత్రులను మించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు పరిచినట్లు మేయర్, టీఆర్ఎస్ నాయకులు చెబుతున్నా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్లేట్‌లెట్ల యంత్రం చెడిపోయినా పట్టించుకునే స్థితిలో అటు వైద్యులు, అధికార పార్టీ నాయకులు ముందుకు రాకపోవడం దారుణం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ నగరంగా కరీంనగర్ ను తీర్చిదిద్దుతున్నామని చెబుతున్న టీఆర్ఎస్ నాయకులు విషజ్వరాలపై పట్టించుకోక పోవడం ఏంటని వారిని ప్రశ్నించారు. అధికార్లు వెంటనే నగరంలోని ఖాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉండకుండా, అలాగే నిల్వ ఉన్న నీటిపై నివారణ చర్య ల్లో భాగంగా గంబోజియా చేపలను వదలాలని, నగరంలో చెత్త పేరుకుపోకుండా, కొబ్బరి బొండాం తదితర వస్తువులు నివాస ప్రాంతాల్లో ఉండకుండా తక్షణ చర్యలు తీసుకొని ప్రజలను రోగాల బారి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. అలాగే చెత్త పేరుకుపోకుండా , కొబ్బరిబొండాం లాంటి వస్తువులను రోడ్లపై , డ్రైనేజీల్లో వేయకుండా డివిజన్ లలో అవగాహన సదస్సులు నిర్వహించాలని స్పష్టం చేశారు. వెంటనే బల్దియా కమీషనర్ సర్వసభ్య సమావేశం నిర్వహించి విష జ్వరాల నిర్మూలనకై పాలక వర్గం, అధికార్ల సూచనలు, సలహాలు తీసుకుని, కార్పొరేటర్లకు, అధికార్లకు అవగాహన సదస్సులు నిర్వహించి, వాటిని డివిజన్ లలో అమలు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న టీపీసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి మాధవి

**- నగరంలో పారిశుద్యం కొండెక్కింది....**

నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్యం కొండెక్కిందని కార్పొరేటర్ గందె మాధవి అన్నారు. 2008వ సంవత్సరంలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డును అందుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుద్య విభాగం అధికార్లు శిక్షణకు వెళ్లడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే డివిజన్‌లలోని పారిశుద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో చెత్తపేరుకు పోకుండా, డ్రైనేజీలు సక్రమంగా ఉండేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకుని, అమలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**- 24/7 నీటి సరఫరా ఉత్తి మాటేనా.....**

నగరంలో 24/7 నీటిసరఫరా చేస్తామని చెబుతున్నా ఆ వైపు పనులు కొనసాగడం లేకపోవడంతో నిరంతర నీటి సరఫరా ఉత్తి మాటేనా అని అన్నారు. గత ఏడు నెలల క్రితం రాష్ట్ర మంత్రితో కలెక్టరేట్ లో రివ్యూ మీటింగ్ లో స్పష్టం చేసినట్లు నగర మేయర్ , అధికార పార్టీ కార్పొరేటర్లు చెప్పినా ఇంతవరకు ఆ దిశగా పనులు ఎందుకు ప్రారంభం కాలేదని డిమాండ్ చేశారు. చేసే పనులే చెప్పాలని, చెప్పిన పనులు చేయాలని వివరించారు. ఏది, ఏమైనా నగరపాలక సంస్థ మేయర్, కమీషనర్ వెంటనే సర్వసభ్య సమావేశం నిర్వహించి, నగరంలో విష జ్వరాల కేసులు పెరగకుండా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని అమలు అయ్యేలా చర్యలు తీసుకొవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో నాయకులు గందె మహేశ్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొమ్మరాతి సాయికృష్ణ, బాశెట్టి కిషన్, నాయకులు మాదాసు శ్రీనివాస్, ఇమ్రాన్, సురేందర్, శ్రీనివాస్, హరీష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను జయించవచ్చు



విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న శిక్షకురాలు రేవతి తురగ

**తిమ్మాపూర్, నవంబర్, 01 (కెఎన్ఎన్) :** నేటి కాలంలో ఆత్మవిశ్వసంతో నిజాయితీతో ఇంటర్వ్యూలను జయించవచ్చని అంతర్జాతీయ నైపుణ్య శిక్షకరాలు రేవతి తురగ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో బహుళ జాతి సంస్థల మౌఖిక పరీక్షలను ఎదుర్కోవడం ఏలా అంశ్షంపై విద్యార్థులకు శిక్షణ అందించెందుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యత, ఏకగ్రత , స్పందన, చురుకుదనం, పరిక్షించి వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ఇంటర్వ్యూలకు వెళ్ళినప్పుడు వాళ్లు అడిగే ప్రశ్నలకు ఏలా సమాధానం చెపితే హెచ్.ఆర్. మేనెజర్‌లు స్వీకరిస్తారో తెలుపుతూ వీడియో ప్రజంటెషన్స్ అందచేశారు. అ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి, మీడియా కో ఆర్డినేటర్ విశ్వప్రకాశ్‌బాబు,వ్యాక్స్ ఇనిసిట్యూట్ అధికారి ఎం.మహేష్‌కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ నియామకం

**హుజూరాబాద్ రూరల్, నవంబర్ 1 (కెఎన్ఎన్) :** హుజూరాబాద్ మండలం బోర్నపల్లి గ్రామంలో మాలసంఘం నూతన కమిటిని ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అధ్యక్షునిగా జూపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గునిగంటి రాజేందర్, గౌరవ సల హదారునిగా ముక్క రాములు, ఉపాధ్యక్షునిగా ముక్క మధు, కోశాధికారిగా పిట్ట శ్రీనివాస్, సంయుక్తకార్యదర్శులుగా ముక్క రమేష్, కరుమల్ల తిరుపతి, సభ్యులుగా స్వామి, రఘుపతి, ముక్క శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటేలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ కల్చరల్, నవంబర్ 1 (కెఎన్ఎన్)** ఇటీవల రాష్ట్రస్థాయి కరాటే పోటీలను జపాన్ కరాటే షోటోకాయి ఆధ్వర్యంలో లాల్‌బహదూర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో కరీంనగర్‌లోని జ్యోతినగర్ పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాలకు చెందిన 4వ, తరగతి చదువుతున్న పి. అన్ష్, కె వశిష్ఠల స్పారింగ్‌లో తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని పొందారు. వీరికి ఎల్లోబెల్ట్లు, వైట్ బెల్ట్, ప్రశంసా ప్రతాలను అందజేశారు. పారమిత విద్యాసంస్థచైర్మన్ ఇ ప్రసాద్‌రావు, డైరెక్టర్ వినోద్‌రావు, అనూకర్‌రావు, రశ్మిత, రాకేష్, ఎక్స్‌ప్లోరికా ప్రిన్సిపాల్ శర్మిష్టా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కరాటే కోచ్ వసంత్ కుమార్, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.